రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



హిందూపురం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న సమన్వయకర్త టీఎన్ దీపిక



పెనుకొండ ఆర్డీఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఆర్డీఓ ఆనంద్ కుమార్



మడకశిర ఇంజనీరింగ్ కళాశాలలో మువ్వన్నెల జెండా ఎగురవేసిన అధ్యాపకులు, విద్యార్థులు

హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు కోర్టులు, పోలీసు స్టేషన్లు, రైల్వేస్టేషన్ తదితర వివిధ ప్రాంతాల్లో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడింది. అధికారులు జాతీయజెండా ఎగురవేసి జాతీయ దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యాలయాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్య్ర సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని వక్తలు పిలుపునిచ్చారు.

- ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

హిందూపురం: హిందూపురం పట్టణ, మండల పరిధిలో పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు న్యాయస్థానం, పోలీసు స్టేషన్స్, రైల్వేస్టేషన్ తదితర వివిధ ప్రాంతాల్లో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడింది. అధికారులు జాతీయ జెండా ఎగురవేసి జాతీయ దేశభక్తిని చాటుకున్నారు.

చిలమత్తూరు: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన మహనీయులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాగమణి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం రూరల్ మండల కన్వీనర్లు రామకృష్ణారెడ్డి, సయ్యద్ నిస్సార్, రాము, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆసిఫుల్లా, కవితారెడ్డి, మింటు, ఎంపీటీసీ ధనుంజయరెడ్డి, రోషన్ అలీ, బీసీ సెల్ రామాంజినేయులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరామిరెడ్డి, శ్రీరాములు, అయూబ్ బైగ్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని షానవాజ్ ఆటో స్టాండ్‌లో వైఎస్సార్‌సీపీ నేత వేణురెడ్డి జెండా ఆవిష్కరించారు.

హిందూపురం టౌన్: పట్టణంలోని ఎంజీఎం పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్య్ర దిన వేడుకల్లో ఎమ్మెల్యే బాలకృష్ణ పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే సీఅండ్‌జీ మిషన్ చర్చ్‌లో స్వాతంత్య్ర వేడుకలను జరిపి, మాజీ సైనికులను సత్కరించారు.

చిలమత్తూరులో..

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

లేపాక్షి: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు శుక్రవారం ఉదయం స్వాతంత్య్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంఈఓ నాగరాజు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: స్థానిక తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాలు, కళాశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బుళ్లసముద్రం ఉన్నత పాఠశాలలో టెన్త్‌లో పాఠశాల స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి రూ.8వేలు, పది మంది విద్యార్థులకు రూ.3 వేల చొప్పున కెనరా బ్యాంకు సిబ్బంది అందజేశారు. పీఈటీ క్లైమెంట్ హని జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు నీలకంఠాపురం పాఠశాల విద్యార్థి మణికంఠకు రూ.5 వేల నగదు అందజేశారు.

అగళి: మండల పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ఎంపీపీ రేణుక, జెడ్పీటీసీ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలో పంద్రాగస్ట్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ రామరావు, ఐకేపీ ఏపీఎం ముత్యాలప్ప, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణనాయక్, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ హనుమన్న, ఎస్‌ఐ ఇషాక్‌బాషా పాల్గొన్నారు.

రొళ్ల: మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జెండాలను ఆవిష్కరించి వందనం చేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు, జెడ్పీటీసీ సభ్యుడు బి.అనంతరాజు, ఎంపీపీ కవిత, తహసీల్దార్ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: మండల కేంద్రంలో స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలను విద్యార్థులు ఊరేగించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దారు శ్రీధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పావగడ: స్థానిక మహాత్మా గాంధీ స్టేడియంలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో తహసీల్దార్ వరదరాజు, ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుదేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్య్రం

పెనుకొండ: మహనీయుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛా స్వాతంత్య్రమని సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించారు. పలువురు న్యాయవాదులు, ఆర్మీజవాన్ వెంకటరవణప్పను సన్మానించారు. కార్యక్రమంలో జూనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి బొజ్జప్ప, జూనియర్ అదనపు సివిల్ జడ్జి రాఖేష్, ఏజీపీ భాస్కరరెడ్డి, న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, శివారెడ్డి, శివశర్మ, చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు. అలాగే పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్య్ర వేడుకల్లో మంత్రి సవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆల్‌కౌసర్ సంస్థ ఆధ్వర్యంలో 790 అడుగుల జాతీయ జెండాను పట్టణంలో ర్యాలీగా ప్రదర్శన చేశారు. అమరవీరుల స్థూపాల వద్ద మాజీ సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు జెండా ఎగురవేశారు. అదేవిధంగా పెనుకొండ మున్సిపల్ పరిధిలో శుక్రవారం స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, డీఎస్పీ నరసింగప్ప, సీఐ రాఘవన్, ప్రభుత్వాస్పత్రి, డిగ్రీ, జూనియర్ కళాశాల, సత్యసాయి జూనియర్, డిగ్రీ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, స్టేట్ బ్యాంక్, ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంకు, కోర్టు, ఆర్అండ్‌బీ, పంచాయితీ రాజ్ కార్యాలయం, ప్రగతి గ్లోబల్‌జెన్, శాంతినికేతన్, బ్రిలియన్స్, ఘనగిరి, సిద్దార్థ, పశుసంవర్థక కార్యాలయం, సబ్‌ట్రెజరీ, సబ్ జైలులో వేడుకలు నిర్వహించారు.

పెనుకొండ రూరల్: పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఆనంద్‌కుమార్ జెండా ఎగురవేశారు. సేవల్లో ఉత్తమ ప్రతిభ కనపబచిన సిబ్బందికి ఆర్డీవో ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కే.స్వాతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు రవిశంకర్ గురూజీ, అహ్మద్ హుస్సేన్, సమీఉల్లా, ఇస్మాయిల్, బండి మారుతీ ప్రసాద్, రామాంజి,పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ మండలంలో..

పెనుకొండ రూరల్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు,కార్యాలయాల్లో స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించారు. స్థానిక మండల మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ గీత ఆధ్వర్యంలో నాయకులు, అధికారులు స్వాతంత్య్ర వేడుకలు శుక్రవారం నిర్వహించారు.కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ కమలా బాయి, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

రొద్దం: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్య్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ ఉదయ శంకర్‌రాజు, ఎంపీడీఓ రామ్‌కుమార్, ఎస్‌ఐ నరేంద్ర, సచివాలయాల వద్ద సర్పంచులు సర్పంచ్ రూప జెండా ఆవిష్కరించారు.

పరిగి: మండలంలో స్వాంతంత్య్ర వేడుకలు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, విద్యాసంస్థలు, కళాశాలల్లో జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దారు హసీనా సుల్తానా, ఎమ్మార్సీ, పోలీస్ స్టేషన్, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లోవేడుకలు నిర్వహించారు. దేశ నాయకుల వేషధారణలు, వారి చిత్రపటాలతో ర్యాలీ చేశారు.

గోరంట్ల: మండల వ్యాప్తంగా స్వాతంత్య్ర వేడుకలు శుక్రవారం నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మారుతీ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ నరేంద్ర, పోలీసు స్టేషన్ వద్ద సీఐ బోయ శేఖర్, రాజకీయ పార్టీ కార్యాలయాల జెండా ఎగురవేశారు.



హిందూపురం కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఏడీజే శైలజ, ఇతర జడ్జిలు



హిందూపురం మండలం చౌళూరు పంచాయతీలో అమర వీరుల స్మారకచిహ్నం వద్ద నివాళులు అర్పిస్తున్న సర్పంచ్,గ్రామస్తులు



షానవాజ్ ఆటోస్టాండ్‌లో విద్యార్థికి స్వీట్ తినిపిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత వేణురెడ్డి



లేపాక్షి ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు



రొళ్ల: జెండాకు వందనం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు



పెనుకొండలో 790 అడుగుల జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం



హిందూపురంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ, అధికారులు



పెనుకొండ కోర్టు ఆవరణలో వేడుకలు నిర్వహిస్తున్న న్యాయమూర్తులు



పరిగి మండలంలోని కొడిగెనహళ్లి ఏపీఆర్ఎస్‌లో విద్యార్థుల విన్యాసాలు



పావగడ: పరేడ్ గ్రౌండ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్



పెనుకొండలో క్యాంప్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న మంత్రి సవిత

క్లుప్తంగా

13న జాతీయ లోక్ అదాలత్



న్యాయవాదులతో సమావేశమైన జడ్జి ఆర్.అశోక్ కుమార్

మడకశిరరూరల్: స్థానిక కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి ఆర్. అశోక్ కుమార్ సూచించారు. శుక్రవారం కోర్టు హాల్‌లో లోక్‌అదాలత్‌పై న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కేసులున్న వారు ఈ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని కేసులను పరిష్కరించుకోవాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ ప్రాసిక్యూటర్ విఠల్ రావు, న్యాయవాదులు గోపీనాథ్, భాస్కర్, కృష్ణమూర్తి, సురేష్ రాజు, బాబు నాయక్, జయరామ్, త్రిలోక్ తదితరులు పాల్గొన్నారు.

వీరకేతమ్మకు పుష్పయాగం



పూల అలంకరణలో వీరకేతమ్మ దేవత

మడకశిరరూరల్: మండల పరిధిలోని కల్లుమర్రిలో వెలసిన వీరకేతమ్మ అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తిశ్రద్ధలతో పుష్పయాగం, కుంకుమార్చన నిర్వహించారు. కమిటీ సభ్యులు మహిళలకు ఒడి బియ్యం అందజేశారు. అదే విధంగా వివిధ గ్రామాల్లోని అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. అర్చకులు భక్తులకు ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చెట్టు తొలగించరూ..



రోడ్డుపై అడ్డంగా విరిగిపడిన చెట్టు

అగళి: మండల పరిధిలోని మధూడి గ్రామంలో అగళికి వెళ్లే మార్గంలో రెండు రోజుల క్రితం ఈదురుగాలులతో కురిసిన వర్షాలకు ఓ చెట్టు రోడ్డుకు అడ్డంగా కూలిపోయింది. రెండు రోజులైనా చెట్టును తొలగించక పోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ మార్గంలో కార్లు, ఆర్టీసీ, స్కూల్ బస్సులు, అతి కష్టం మీద ముందుకు వెళ్తున్నాయి. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించాలని కోరుతున్నారు.

తుమ్మల మారెమ్మకు ప్రత్యేక పూజలు



అలంకరణలో తుమ్మల మారెమ్మ

అమరాపురం: మండల కేంద్రంలోని శిరా రోడ్డులో ఉన్న తుమ్మల మారెమ్మ దేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి వివిధ రకాల అభిషేకాలు చేపట్టారు. వివిధ పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళ హారతి ఇచ్చారు. సాయంత్రం భక్తులకు అన్నదానం చేశారు.

మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ



మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీని పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత వేణురెడ్డి

చిలమత్తూరు: వైఎస్సార్‌సీపీ నేత మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ కంటికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నేత వేణురెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో చిలమత్తూరు మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ ధనుంజయరెడ్డి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే హిందూపురం రూరల్ మండలం సింగిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రంగప్ప అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వేణురెడ్డి పరామర్శించారు.

కొల్హాపురి మహాలక్ష్మికి పూజలు

రొళ్ల: మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో వెలసిన కొల్హాపురి మహాలక్ష్మీ దేవి ఆలయంలో శ్రావణ మాసం, 79వ స్వాతంత్య్ర దినోత్సవం వేడుకల సందర్భంగా త్రివర్ణ పతకం రూపంలో అలంకరించారు. శ్రావణ మాసం కావడంతో వేకువజామున అమ్మవారికి సుప్రభాత సేవలు మొదలుకుని అంకురార్పణ, కుంకుమార్చన, అభిషేకం, తులసీ పూజ చేశారు. అనంతరం వెండి, బంగారు ఆభరణాలతో పాటు పూలతో అలంకరణ చేసి మహామంగళారతి ఇచ్చారు. చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా కర్ణాటక ప్రాంతాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో రాజవంశీకుడు దొర రంగప్ప రాజు, కైవాడస్తులు పాల్గొన్నారు.



రత్నగిరిలో త్రివర్ణ రూపంలో దర్శనమిచ్చిన కొల్హాపురి మహాలక్ష్మీ దేవి

నూతన న్యాయస్థాన భవన నిర్మాణానికి సహకరించండి

హిందూపురం: హిందూపురంలో నూతన న్యాయస్థాన భవన సముదాయ నిర్మాణానికి సహకరించాలని స్థానిక న్యాయవాదులు ఎమ్మెల్యే బాలకృష్ణ కోరారు. న్యాయవాదుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే స్థానిక బార్ అసోసియేషన్ ఆఫీసును సందర్శించారు. స్థానికంగా న్యాయస్థానానికి అవసరమైన భవన సముదాయాలు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తూ హిందూపురంలో అదనపు జిల్లా కోర్టును గతంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు కృషి చేశారని, ఎమ్మెల్యేగా మీరు జిల్లా కోర్టు ఏర్పాటు చేయించాలని కోరారు.న్యాయస్థాన భవన సముదాయాలు శిథిలావస్థకు చేరుకున్నాయని నూతన భవన నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే రూ.30 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయని, విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. న్యాయవాదులకు ఇంటి పట్టాలు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప,కార్యదర్శి రామచంద్రప్ప న్యాయవాదులు శివశంకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఉన్నత చదువులు చదవాలి

రొళ్ల: బాలురకు ధీటుగా బాలికలు ఉన్నత చదువులు చదవాలని జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు, కెనరా బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని కెనరా విద్య జ్యోతి పథకం కింద స్కాలర్‌షిప్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అశోక్, గోల్డ్ అప్రైజర్ కరుణ్‌కుమార్, అటెండర్ పి.శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాలొన్నారు.

డైరీల ఆవిష్కరణ



డైరీలను ఆవిష్కరిస్తున్న మంత్రి తదితరులు

పెనుకొండ: పట్టణంలోని మంత్రి సవిత క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఇతర నాయకులతో కలసి శుక్రవారం డైరీలను ఆవిష్కరించారు. 8, 9,10వ తరగతి విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10 వేల డైరీలను పంపిణీ చేయాలని మంత్రి నిర్ణయించారు.

అసోసియేషన్‌కు విరాళం

మడకశిరరూరల్: పట్టణంలోని తాలుకా పింఛన్ దారుల అసోసియేషన్‌కు మాజీ ఎంఈఓ అబ్రహం రూ.10 వేల నగదు అందజేశారని అసోసియేషన్ అధ్యక్షుడు మల్లికార్జున తెలిపారు. అనంతరం అసోసోయేషన్ భవనంలో జాతీయ జెండాను ఎగరవేసి స్వీట్లు పంచి పెట్టారు.

నాగలమడక ఆలయ జీర్ణోద్ధరణకు చర్యలు



ఆలయ బ్లూ ప్రింట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్

పావగడ: తాలూకాలోని ప్రఖ్యాతి చెందిన నాగలమడక పురాతన అంత్య సుబ్రహ్మణ్య స్వామి దేవాలయ జీర్ణోద్ధరణకు ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ వేగవంతంగా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆలయ జీర్ణోద్ధరణ బ్లూ ప్రింట్‌ను నిశితంగా పరిశీలించారు. సుమారు రూ.24 కోట్ల నిధులతో చేపట్టనున్న ఆలయ జీర్ణోద్ధరణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలోని కుక్కె, ఘాటి సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయాల తరహాలో స్థానిక అంత్య సుబ్రహ్మణ్య స్వామి దేవాలయాన్ని తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుదేశ్ బాబు, మాజీ చైర్మెన్లు రాజేశ్, శంకర రెడ్డి, పీడబ్ల్యూడీ ఏఈఈ చేతన్ పాల్గొన్నారు.

కేకాతి గ్రామంలో వైద్య శిబిరం

గుడిబండ: మండలంలోని కేకాతి గ్రామంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి షమీవుల్లా, వైద్యాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈఓఆర్డీ నాగరాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

650 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ



సోమందేపల్లిలో ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలో ముస్లింలు 650 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం నమాజు ప్రార్థనల అనంతరం జామియా మసీదు నుంచి గ్రామంలో ర్యాలీ చేశారు.

శ్రావణ శోభ

గుడిబండ: శ్రావణ శుక్రవారం సందర్భంగా మండల పరిధిలోని హిరేతుర్పిలో వెలిసిన ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. తొలుత ఆంజనేయస్వామి విగ్రహానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి, గంగాజలంతో అభిషేకించారు. భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

నేడు 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ'

లేపాక్షి: మండలంలోని శిరివరం, మైదుగోళం పంచాయతీల్లో శనివారం బాబు షయ్యరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నిస్సార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిరివరంలో ఉదయం 9.30 గంటలకు, మైదుగోళంలో 10.30 గంటలకు కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల నాయకులు హాజరు కావాలన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణతో ర్యాలీ చేశారు. అనంతరం ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు 'ఉత్తమ' అవార్డులు



సీఎండీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న లేపాక్షి ఏఈ వెంకటేశులు



పెనుకొండ ఆర్డీఓచేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న అమరాపురం తహసీల్దార్ లక్ష్మీనరసింహ



అగళి తహసీల్దార్ సుబ్బారావు



మంత్రి సవిత చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న అగళి ఎంఈఓ-2 చంద్రశేఖర్

సాక్షి బృందం: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసిన సందర్భంగా శుక్రవారం భారత స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించకుని ఉత్తమ అవార్డులను హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాలోని పలువురు అధికారులు అందుకున్నారు. అలాగే పుట్టపర్తిలో జరిగిన వేడుకల్లో మంత్రి సవిత చేతులు మీదుగా అవార్డులు అందుకున్నారు. అదేవిధంగా జిల్లా విద్యాధికారి, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్ట డైరెక్టర్ చేతుల మీదుగా పలువురు సిబ్బంది ఉత్తమ అవార్డులు అందుకున్నారు. అవార్డులు అందుకున్న అధికారులను తోటి సిబ్బంది అభినందించారు.